తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్


సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

సోమవారం

06 అక్టోబర్ 2025

పేజీలు : 10




# 'స్థానిక' ఆశావహులలకు..

# చుక్కెదురు..!

- రిజర్వేషన్ల తీరుపై

ముఖ్య నేతల్లో అసంతృప్తి

- అవకాశం ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి
- రిజర్వేషన్ల ప్రక్రియపై పెదవివిరుస్తున్న సీనియర్ నాయకులు
- మునిపల్లి జడ్పిటిసి, ఎంపీపీ స్థానం ఎస్సీ జనరల్
- గ్రామ పంచాయతీల రిజర్వేషన్ కూడా ఇదే తంతు
- మండలంలో రిజర్వేషన్ తీరుపై సర్వత్రా చర్చ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 5 (జనం సాక్షి)**

స్థానిక సంస్థ ల ఎన్నికల సమయం దగ్గర పడుతుండ డంతో ఆశావహుల్లో ఆందోళన, అయోమయం నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినది. సంగారెడ్డి జిల్లా మునిపల్లి జడ్పిటిసి, ఎంపీపీ, సర్పంచ్ స్థానాలలో పోటీ చేయాలనుకునే వారు గత పది పదిహేను సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేసి ఒక్క అవకాశం కోసం ఎదురుచూశారు. రిజర్వేషన్లు వారికి అనుకూ లంగా రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ సారి అవకాశాన్ని జారవిడుచుకోవద్దనే ఉద్దేశంతో ఆశావహులు ఉన్నా వారి స్థానాలలో అనుకూలంగా రిజర్వేషన్లు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. మిగతా2లో



## న్యాల్ కల్ మండల భాజపా నేతలు బీఆర్ఎస్‌లో చేరిక

**- స్వాగతించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కే.మాణిక్ రావు**



**న్యాల్ కల్, అక్టోబర్ 05, (జనం సాక్షి) :** న్యాల్ కల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భాజపా నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఉదయం హైదరాబాదులోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు వ్యక్తిగత నివా సంలో.. స్థానిక జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావు సమక్షంలో భాజపా పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పార్టీ కండువాను కప్పి పార్టీలో చేర్చుకున్నారు. మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు కమలాబాయి పాటిల్ భర్త, భాజపా సీనియర్ నాయకుడు పాండు రంగారావు పాటిల్, మరియం పూర్ మాజీ సర్పంచ్ బసవరాజ్ పాటిల్, నాయకులు మల్లప్ప, జరప్ప, శివకుమార్, భీమన్న, రాజు, తదితరులు పార్టీలో చేరారు. మండలంలోని రాజోళ,గణేష్ పూర్, మరియం పూర్,ఇబ్రహీంపూర్, తదితర గ్రామాలకు చెందిన భాజపా శ్రేణులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాల్ కల్ మండల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జెడ్పిటీసీ, ఎంపీపీ పీఠం దక్కించుకునేలా కృషి చేయాలని అలాగే అధిక సంఖ్యలో సర్పంచులను కైవసం చేసుకునేలా శ్రమించాలని మాజీమంత్రి పార్టీలో చేరిన వారికి సూచించారు. కార్యక్రమంలో అప్పారావు పాటిల్, హనీఫ్, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన మాజీ ఎంపీపీ మొగులప్ప



**రాయికోడు,అక్టోబర్ 5 (జనం సాక్షి)**


రాయికోడ్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఎస్ మొగలప్ప బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం జోగిపేటలో నిర్వహించిన అలై బలై కార్యక్రమంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ నేతృత్వంలో బిజెపి పార్టీలో చేరారు.ఆయనకు మాజీ ఎంపీతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్ మొగులప్ప మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశానికి చాలా అభివృద్ధి పతంలో నడిపిస్తున్నాడని మోడీ అభివృద్ధికి ఆకర్షితులై తాను బిజెపి పార్టీలో చేరానని తెలిపారు. రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ఆయన మ దీమ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుని థో పాటు బిజెపి నాయకులు గణేష్ మాణిక్ విట్టల్ రెడ్డి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.



## చిట్కుల లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలి

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే రోహిత్ రావు**

**తూప్రాన్ అక్టోబర్ 5 (జనం సాక్షి):** చిట్కుల లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే మైనాం పల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌లు తెలిపారు. రాష్ట్ర సర్పంచ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి తల్లి లక్ష్మి దశదినకర్మకు హాజరైన సందర్భంగా మాట్లాడారు. కల్లూ రు హరికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి బిజెపి నాయకులు చంద్రశేఖర్ నాయ కులు జావిద్ ధర్మేందర్ పాల్గొన్నారు.



## దోచుకుంటూ.. దాచుకుంటున్నారు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**



**జోగిపేట అక్టోబర్ 5 (జనం సాక్షి)**

గతంలో టిఆర్ఎస్ పార్టీ వాళ్లు రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి దోచుకుంటే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అదే పని చేస్తూ రాష్ట్ర ఖజానాను దోచు కొని దాచుకుం టుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షు లు రామచంద్రరావు అన్నారు ఆదివారం నాడు జోగిపేటలో బిజెపి ఆధ్వర్యంలో అలై బలై కార్యక్రమం ధూమ్ ధామ్‌గా జరిగింది. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు రెండు పార్టీలు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి సొంత ప్రయోజనా లను చూ సుకుందన్నారు. వర్షాలతో రాష్ట్రం అతలాకుతలమై రైతులు నష్టపోతే వారిని పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వంలో సర్పం చులకు చేసిన పనుల నిధులు ఇవ్వకపోవడంతో ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. వచ్చే స్థానిక సంస్థనికల్లో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచులు అధిక సంఖ్యలో గెలిపించుకొని జిల్లా పరిషత్‌ను బిజెపి కైవసం చేసుకుంటుందని ఆయన జోష్యం చెప్పారు. అనంతరం ప్రముఖ న్యాయవాది చంటి ప్రభు కూతురు చంటి దేవిక తన అను చరులతో బిజెపిలో చేరారు. దీనికి రాష్ట్ర అధ్యక్షులు ఆమెకు బిజెపి కండువా కట్టి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి. మాజీ ఎంపీ బీబీ పాటిల్ బిజెపి జిల్లా అధ్య క్షులు గోదావరి అంజిరెడ్డిలు మాట్లాడారు. రాష్ట్ర నాయకులు సంగప్ప, అనంతరావు కులకర్ణి జగదీశ్వర్, గంగా జోగినాథ్, ప్రభాకర్ గౌడ్, ఆయా మండలాల బిజెపి అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

## సింగూర్ బ్యాక్ వాటర్‌తో సర్వస్వం కోల్పోయాం

**- కనీసం సకాలంలో రాయితీ విత్తనాలిచ్చి ఆదుకోండి**

**- సహకార సంఘం డైరెక్టర్ జనార్ధన్ రెడ్డి**



**న్యాల్ కల్, అక్టోబర్ 05, (జనం సాక్షి) :** నెలరోజులకు పైగా మండలంలో కురుస్తున్న అతిభారీ వర్షాలు, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి వచ్చిన వరద ఉధృతి, సింగూరు ప్రాజెక్టు (మంజీరా నది) బ్యాక్ వాటర్ వచ్చి చేరడంతో వేలాది ఎకరాల్లో పంటలు పూర్తిగా నీటమునిగి రైతులు నష్టపోయారని, కనీసం సకాలంలోనైనా అవసరమైన రాయితీ విత్తలందించి ఆదుకోవాలని న్యాల్‌కల్ సహకార సంఘం డైరెక్టర్, రైతు నాయకుడు జనార్ధన్ రెడ్డి ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రంగానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో డైరెక్టర్ మాట్లాడుతూ.. సింగూరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్ బాధిత గ్రామాలైన మండలంలోని ఛీకూర్తి, కాకిజనవాడ, హుస్సేన్ నగర్, ముర్తుజాపూర్, అమీరాబాద్, రాఘవాపూర్, తదితర గ్రామాలకు చెందిన రైతులు, కౌలు రైతులు రూ:వేలు, లక్షలు వెచ్చించి వేలాది ఎకరాల్లో పత్తి పంట, వందలాది ఎకరాల్లో సోయా, పెసర, మినుము పంటలను సాగుచేశారు. గత దశాబ్ద కాలంలోనే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ఎప్పుడూ లేనివిధంగా అతిభారీ వర్షాలు కోరడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. కనీసం "రభి"పంటగా సాగు చేయనున్న "శనగ" విత్తనాలను "శతశాతం" రాయితీపై రైతులకు అందజేసి ఆదుకోవాలని కోరారు.

## విరిగిన విద్యుత్ స్తంభం పటించుకొని..



**మొగుడంపల్లి, అక్టోబర్ 5 (జనం సాక్షి):** మొగుడంపల్లి మండలంలోని ధనశ్రీ గ్రామంలో 11 కేవీ విద్యుత్ స్తంభం విరిగి ప్రమాదకరంగా మారిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్తంభం కిందభాగం పూర్తిగా బద్దలై, పక్కకు వంగిపోయి ఉన్న విద్యుత్ అధికారులు స్పందించడం లేదని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని మార్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# 'స్థానిక' ఆశావాహులకు చుక్కెదురు..!



**ఏం చేద్దాం.. ఎలా చేద్దాం..**

ఈ ఎన్నికలను పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఆచితూచి అడుగులు వేస్తు న్నాయి. ఏం చేద్దాం.. ఎలా చేద్దాం, ఎలాంటి వ్యూహాలతో ముందుకె ళదాం.. వార్డుల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయి. రిజర్వేషన్లను బట్టి అభ్యర్థులు ఎవరు ఈ అంశాలపై పార్టీలు జోరుగా చర్చలు సాగి స్తున్నాయి. ఆయా పార్టీల నేతల ఇళ్ల ముందు కార్యకర్తలు, ఆశావహుల హడావుడి ఎక్కువైంది. తమ తమ పార్టీలకు చెందిన వారు తప్పకుండా గెలిచే సీనియర్ నాయకులకు రిజర్వేషన్ల పరంగా అవకాశాలు రాకపోవడంతో కిందిస్థాయి నాయకులను పోటీలో దింపితే గెలిచే అవకాశాల కోసం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం ముఖ్యంగా మునిపల్లి మండలంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో ఉత్కంఠ నెలకొంది. ఈసారి ఎలాగైనా మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని ఇరు పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు.

**రిజర్వేషన్ల తీరుపై ముఖ్య నేతల్లో అసంతృప్తి**

మునిపల్లి జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచుల స్థానాలకు ఒక్కో పార్టీ పరంగా ముగ్గురు నుంచి నలుగురు పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి మారిన వారు తిరిగి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మారిన నాయకులు అవకాశం వస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం కొంతమందికి రిజర్వే షన్లు కలిసి రాకపోవడంతో లబోదిబోమంటున్నారు.

**పార్టీలలో అంతర్యుద్ధం**

బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య ఆధిపత్యపోరు నడుస్తుంది. మునిపల్లి మండలంలో ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య నివురు కప్పిన నిప్పులా ఆగాదం ఉన్నప్పటికీ బయటపడటం లేదు. దీనికి అంతటికి కారణం రాజకీయ ఆదిపత్యం కోసం అయినప్పటికీ కొన్ని సంవత్సరాలుగా పార్టీకి ప్రజలకు సేవ చేస్తున్నప్పటికీ తమకు అవకాశాలు ఇవ్వడం లేదని అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. నేతల మధ్య కొరవడిన సక్యత చర్చనీయాంశంగా మారిందని మండల ప్రజలు. గుసగుసలాడుతు న్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మండలానికి వచ్చిన సందర్భంలో కూడా తమకు సమాచారం లేదంటూ ఒకరిపై ఒక్కరు ఆరోపణలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**ఆశావాహుల్లో నిరుత్సాహం**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి జడ్పిటిసి, ఎంపీపీ ఎస్సీ రిజర్వేషన్ కావడంతో సుదీర్ఘంగా పార్టీ కోసం పనిచేసిన బీసీలకు చుక్కెదురైంది. ఎంపీపీ ఎస్సీ రిజర్వుడ్ అయినప్పటికీ తాము పోటీ చేసే ఎంపీ టీసీ స్థానానికి బీసీ రిజర్వేషన్ రావడంతో కొంత మంది పోటీ చేయడంలో ఆలోచనలో పడ్డారు. మరో ఎస్సీ రిజర్వు ఉన్న ఎంపీటీసీ గ్రామాలలో పోటీ చేస్తే గెలుస్తామా లేదా అని సం దిగ్ధంలో కొంతమంది ఉన్నారు. ఇలా చాలామంది సీని యర్ నాయకులకు రిజర్వేషన్లపరంగా పోటీ చేయలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా జెడ్పి టిసి, ఎంపీపీ బరిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశి కుమార్, పెద్దలోని మాజీ ఎంపీ టీసీ వెంకటేశం కాంగ్రెస్ పార్టీ నుంచి సంఘ సేవకులు అంతారం నరసింహ గౌడ్, పిల్లోడి సతీష్ కుమార్, పెద్ద గోపులారం మాజీ ఎంపీటీసీ బి. పాండు, బుదేరా మాజీ ఎంపీటీసీ మనోహర్ పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న రిజర్వేషన్లు అనుకూలంగా రాలేదు. దీంతో ఆశావాహుల్లో కోర్టు రిజర్వేషన్లను మార్పు చేస్తే తమకు అవకాశం వస్తుందేమోనని ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

# మహిమగల తల్లి తుల్జ భవాని మాత.. !



**సంగారెడ్డి ప్రతినిధి, మొగుడంపల్లి అక్టోబర్ 5 (జనం సాక్షి)** మహిమ గల తల్లి... భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారు.. అనేక మంది భక్తులు ఇలవేల్పుగా కొలిచే తుల్జా భవాని ఆలయం సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం లోని కంజామాల్ పూర్ (బోనామా పల్లి) గ్రామంలో వెలసింది. అమ్మవారికి ప్రతి రోజు ప్రత్యేకపూజలు నిర్వహించినప్పటికీ దసరా నవరాత్రి ఉత్సవాలకు కాలినడకన వేలాది మంది భక్తులు హాజరై తుల్జా భవాని మాతకు దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. దాదపుగా కొన్ని వందల సంవత్సా రాల కిందట ఛత్రపతి శివాజీ మహారాజు స్వయంగా ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పూర్వీకులు చెప్తున్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మొగుడంపల్లి మండలంలోని బోనమాపల్లెలో వెలసిన పురాతన ఆలయంలోని భవాని మాత కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు. నవరాత్రుల సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజు నిర్మించిన ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు కాలినడకన ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయ నిర్మాణ శైలీ, శిల్పకళ, శిలా శాసనాలు ఆ కాలపు ఆధ్యాత్మిక గాథలకు దర్పణంగా నిలుస్తున్నాయి.

**ఆధ్యాత్మిక కేంద్రంగా శోభిల్లుతున్న బోనామా పల్లి**

**ఛత్రపతి శివాజీ నిర్మించినట్లు ఆనవాళ్లు**

**ఉట్టిపడుతున్న కళా వైభవం**

**ఆలయంలో దసరా నవరాత్రులు ప్రత్యేకం**

**కాలినడకన అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**





**తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు**

భవాని మాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు నిర్వాహకులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం హెూమాలు, ప్రత్యేక పూజలు, శ్రీవిద్యా ఆరాధనలు నిర్వహించడం జరుగ ుతుంది. సాయంత్రం అమ్మవారికి మహా మంగళహారతి సమర్పిస్తారు. అనంతరం అన్నదానం, ప్రసాద వితరణ ఉంటుంది.

**ఆర్ఎస్ఎస్ సభ్యులు విశేష సేవలు**

శ్రీ భవాని మాత ఉత్సవాల సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) సభ్యులు విశేష సేవలు అందించారు. భక్తులకు దారి చూపడం,



శ్రద్ధాభక్తులతో వచ్చిన వృద్ధులకు సహాయం చేయడం, ట్రాఫిక్ నియంత్రణ, నీటి పంపిణీ వంటి సేవలతో వారు అందరి ప్రశంసలు అందుకున్నారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు**

తొమ్మిది రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటాయి. భక్తిగీతాలు, నృత్యాలు, జానపద ప్రదర్శనలు జనం మనసులను రంజింపచేస్తాయి. చిన్నారులు ప్రదర్శించే సాంస్క కార్యక్రమాలు, భజనలు చూపరులను మంత్రముగ్ధులను చేస్తాయి. శివాజీ మహారాజు చరిత్రకు గుర్తుగా నిలిచే మహెూత్సవం ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో గ్రామంలో సందడి నెలకొంది.

**ఆధ్యాత్మికత సంతరించుకుంటుంది**

**- ఆలయ అర్చకులు బాలాజీ రావు.**



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మికత సంతరించుకుంటుంది. నిత్యం భక్తుల రద్దీతో భవాని నామ స్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని కోర్కెలు తీర్చే తల్లిగా కొలుస్తారు. అమ్మవారి దర్శనం సుదూర ప్రాం తాల నుంచి ప్రతి సంవత్సరం నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా హాజరై దర్శించుకుంటారు. భవాని మాత ఎంతో మహిమాన్విత దేవతగా భక్తుల ప్రగాఢ నమ్మకం. మా గ్రామంలో శివాజీ మహారాజ్ భవాని మాత ఆలయం నిర్మించడం మా అదృష్టం.

# కాంగ్రెస్‌కు ఎన్నికల భయం

ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5(జనం సాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు ఎన్నికలభయం పట్టుకుందని అందుకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధంగా లేరని బిజెపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలో ఇచ్చిన బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కోసం రాష్ట్ర ప్రభుత్వం బిల్లు, ఆర్డినెన్సులు ఎన్ని తెచ్చినా కోర్టు ఆపుతుందంటూ జిమ్మిక్కులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసిల పట్ల అసలు చిత్త శుద్ధి లేదని విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదించి 42 శాతంలో 10 శాతం ముస్లింలకు కేటాయిస్తూ బిల్లును కేంద్రానికి పంపించడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అసలు రంగు బయటపడిందని అన్నారు. మతపర రిజర్వేషన్లు చట్ట విరుద్ధం అని రాజ్యాంగం చెబుతున్న కేవలం నెపాన్ని కేంద్రంలో ఉన్న బిజెపిపై నెట్టడానికేనని అన్నారు. అంతే కాకుండా రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉండగా రిజర్వేషన్లను ప్రకటించడం అది ఎలాగో కోర్టు కొట్టి వెస్తుందన్న విషయం తెలిసి బిసి లను మభ్యపెట్టడం కోస మేనన్న విషయం ప్రజలు గుర్తి స్తారని అన్నారు. కేవలం ఓటమి భయంతోనే జిమ్మిక్కులు చేస్తు ఎన్నికలకు వెళ్ళడం లేదని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిపినా ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ది చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు.



## జిల్లా వ్యాప్తంగా కమిటీలు

- వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు

**సంగారెడ్డి, అక్టోబర్ 5 (జనం సాక్షి)** జిల్లాలోని అన్ని మండలాలలో వీరశైవ లింగాయత్ సమాజం కమిటీలు వేయడం జరుగుతుందని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు పేర్కొన్నారు. ఆదివారం సదాశివపేట పట్టణంలోని బసవేశ్వర మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అడ్ హక్ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో అడక్ కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఆదివారం ఎన్నుకున్న వారిలో సదాశివపేట మండలం నుండి చాట్ల నరేందర్, పట్లోళ్ల నాగేశ్వర్ పడమటి అంజన్న, సంగారెడ్డి మండలం నుండి రేవన సిద్దప్ప, కె. హరి శంకర్, కంది మండలం నుండి బుగ్గన గారి వీరేశం, ఆకుల ఆశోక్, నేలిగే వీరేశం, కొండాపూర్ మండలం నుండి బుసెట్టి నాగప్ప, శివుడులను నియమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద బజార్ సమాజం అధ్యక్షులు గందిగా రాజు, వినోద్, అనిమిశెట్టి జయప్రకాశ్, పోలీస్ సంతోష్ పాటిల్, శాంతు కుమార్, వీర మహేందర్, పిల్లోడి వీరేషం, పిల్లోడి విశ్వనాథం, చెల్మెడ బస్వరాజ్, బుగ్గన్న గారి మల్లికార్జున్, వెన్న చక్రేశ్వర్, చెల్మెడ రాములు, గంతల బస్వారాజ్, శివకుమార్, వినోద్, సతీష్, నవీన్ రామోజి పాల్గొన్నారు.

## నేడు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5(జనం సాక్షి):** నారాయణపేట మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 6న ఉదయం 11:00 గంటలకు సివిఆర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ నారాయణపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపురం సదా శివారెడ్డి తెలిపారు. ప్రతి గ్రామం నుండి మండల స్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ ,జడ్పీటీసీ, వార్డు మెంబర్ల ఆశావాహులు పాల్గొని పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మండల పరిధిలోని మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారి గత ఎన్నికల అనుభవాలను పంచుకోవాల్సిందిగా కోరారు.

## దుర్గామాత నిమజ్జనంలో జహంగీర్



**వనపర్తి టౌన్ అక్టోబర్ 5 (జనం సాక్షి)** వనపర్తి జిల్లా కేంద్రం 31వ వార్డ్ బస్వన్న గడ్డ హనుమాన్ యూత్, శిశు మందిర్ పార్క్ లో ఫ్రెండ్స్ యూత్ ప్రతిష్టించుకున్న దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు డాక్యుమెంట్ రైటర్ జహంగీర్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో యువకులు,మహిళలు పాల్గొని భక్తిశ్రద్దల తో ఆటపాటలతో, అమ్మవారిని, అమ్మ చెరువులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమలో ఆనంద ,కార్తీక్ తరుణ్ ,బంటి ,వివేక్ ,పార్వతి, సువర్ణ,చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కృష్ణ, అక్టోబర్ 5 (జనం సాక్షి):** కృష్ణ మండలం పరిధిలోని తెలంగాణ, కర్ణాటక సరిహద్దులో ఆదివారం కృష్ణ నది బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఇలా ఉన్నాయి. శక్తినగర్ కెపిసి సిహెచ్ పి-1 స్టాకర్‌లో మెంటెనెన్స్ పని చేస్తున్న కార్మికుడు దేవసూగుర్ జనతా కాలనిలో నివాసించే ఖాజా హుసేన్ తండ్రి మోదిన్ అనే వ్యక్తి ఆదివారం గుడెబల్లూర్, టై రోడ్ నుండి బ్రిడ్జి పై, శక్తి నగర్ వెలు తుండగా బ్రిడ్జి గోడకు ఢీకొని తలకు గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే సమాచారం అందుకుని సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్న కృష్ణ పోలీసులు సందర్శించి మృత దేహాన్ని ప్రైవేటు వాహనంలో పోస్టుమార్టం నిమిత్తం రాయచూర్ రిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. ఈ ఘటన గురించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జిటిఆర్‌కు భవాని మాత ఊరేగింపు ఆహ్వానం



**సదాశివపేట అక్టోబర్ 5 (జనం సాక్షి)** పట్టణంలోని రజక కేరీ పెద్దమ్మ భవాని మందిరం అమ్మవారి విగ్రహ ఊరేగింపు మహోత్సవ ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ నాయకుడు, జిటిఆర్ దేవలపర్ అధ్యక్షుడు గారెలు తుల్జారాంకు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7 మంగళవారం పౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారి ఊరేగింపు జిటిఆర్ దేవలపర్ అధ్యక్షుడు తుల్జారాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రాంగణంలో ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## చిట్యాల దుర్గామాత చీరల వేలానికి రూ.12 లక్షల 38 వేలు



**వనపర్తి టౌన్ అక్టోబర్ 5 (జనం సాక్షి)** చిట్యాల దుర్గామాత చీరల వేలానికి రూ.12 లక్షల 38 వేలు వేలంపాటలో వచ్చాయని దుర్గామాత కమిటీ సభ్యులు తెలియజేశారు. వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో శివాలయం దగ్గర నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ప్రతిష్టించారు. భక్తులకు రోజు ఒక రూపంతో దర్శనమిచ్చారు. గ్రామస్తులు భక్తిశ్రద్దలతో ఘనంగా అమ్మవారిని పూజించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి కమిటీ సభ్యులతో పాటు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేటలో దుర్గాష్టమి వేడుకలు విజయవంతం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో దేవీ నవరాత్రి వేడుకలు ఈ సారి అత్యంత ఘనంగా జరిగాయని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భీంచందర్ గౌడ్,కార్యదర్శి మిర్చి వెంకట య్య తెలిపారు.అమ్మవారిని నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమ జ్జనం చేశారని తెలిపారు నవరాత్రి వేడుకలలో భక్తులు ప్రతి రోజు అమ్మవారిని దర్శించుకుని తరించారని తెలిపారు.నవరాత్రులు సజావుగా సాగేలా సహకరిం చిన భక్తులకు ,అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కనుల పండుగగా శ్రీనివాస కళ్యాణం

**నారాయణపేట అక్టోబర్ 05(జనం సాక్షి) :** నారాయణపేట పట్టణం కొౌరంపల్లి శివారులో వెలిసిన శ్రీ తీర్థం వెంకటేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం ఈ దేవాలయం ప్రాంగణంలో శ్రీనివాస కళ్యాణం కనులు పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తి గీతాలను లక్ష్మీ శోభన భజన మండలి సభ్యుల ఆధ్వర్యంలో గీతాలాపన చేశారు. అలాగే హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమం మేనేజర్ హరిషా చారి, అర్చకులు కోప్రేష్ చారి, డాక్టర్ అనిరుధ్‌చారి, రఘుప్రేమ్ తీర్థాచార్యులు, గోపినాథ్ గోపినాథ్, మద్యేశ్ ఆచార్యులు, జీ. రవీంద్ర చారీ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 5 (జనం సాక్షి)



జోగులాంబ గద్వాల జిల్లా సత్యసాయి విద్యా మందిరంలో కర్నూల్ నేత్ర వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్య సాయి విద్యా మందిర్ కన్వీనర్ చిగుళ్లపల్లి సాయి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు 200 మంది పాల్గొనగా అవసరమైన వారికి కళ్లద్దాలు మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### - గంగపుత్ర యూత్ సభ్యుల అందజేత

వెల్దండ అక్టోబర్ 05 (జనంసాక్షి) : వెల్దండ మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి చెందిన చెర్క కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆకుటుంబాని గంగపుత్ర యూత్ సభ్యులు పరామర్శించి అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. గంగపుత్ర యూత్ సభ్యులు చేయూత చేసిన రూ. 23 వేలు మృతుని కుటుంబ సభ్యులకు గంగపుత్ర యూత్ సభ్యులు అందజేశారు. గంగపుత్ర యూత్ సభ్యులు బాలకృష్ణ,సందీప్, రమేష్,శశికాంత్,శ్రీను,సాయి, శివ, గంగరాజు పరశురాములు,బాలయ్య,నరేష్, చంద్రమౌళి, శ్రీకాంత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామ శివారులో ఇసుక డంపు సీజ్



మిడ్జిల్ అక్టోబర్ 5 (జనం సాక్షి)

మండలంలోని కొత్తూరు గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను డంప్ చేస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు, రెవెన్యూ అధికారులు వెళ్లి ఇసుక డంపులను సీజ్ చేసినట్టు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్దకల్ అక్టోబర్ 5 (జనంసాక్షి)

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001 2002 బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురువులు వెంకటరాములు, వెంకటేశ్వర కళావతి, వరలక్ష్మి, వీరన్న, జార్జి, మియా,మండల్ విద్యాధికారి జి. సురేష్ గురువులకు స్వాగతం పలికి మొదట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ దర్శించుకుని దర్శించుకున్నారు. గురువులకు ఘనంగా పూలు వెదజల్లుతూ స్వాగతం పలుకుతూ ప్రతి ఒక్కరిని ఆహ్వానించిపూల బోకేనా అందించి శాలువతో సన్మానించారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు వారి అభిప్రాయాలు వ్యక్తపరిచారు. పూర్వం విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలతో బతుకమ్మ ఆటపాటలకు చిందులు వేస్తూఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రామాంజనేయులు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.




## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం



- మహమ్మద్ ఖాజాను సన్మానించిన రావుల

వనపర్తి బ్యూరో అక్టోబర్ 5 (జనంసాక్షి)

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి విడత జాబితాలో ఎంబిబిఎస్ సీటు సాధించిన, పెబ్బేరు మండలం, యాపర్ల గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ మహమ్మద్ అలీ పీర్, రబియా బేగం దంపతుల కుమారుడు మహమ్మద్ ఖాజా ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఖాజాను శాలువ కప్పి ఘనంగా తండ్రి కుమారుడికి సన్మానించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత స్థాయిలో విజయాలు సాధించి యాపర్ల గ్రామానికి తల్లిద ండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణ సాయి, వైస్ చైర్మన్ కర్రి స్వామి, పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, శ్రీరంగాపురం మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, యాపర్ల మాజీ సర్పంచ్, ఆర్ఎంపీ డాక్టర్ ఆనంద్, రాజశేఖర్, వడ్డే రమేష్, దిలీప్ రెడ్డి, కోటేశ్వర్, సీతారాం వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

### మెడికల్ సీటు సాధించిన దళిత కుటుంబానికి చెందిన సి. భాను రేఖ

అమరచింత (జనం సాక్షి) : అమరచింత మండలంలోని సింగంపేట గ్రామానికి చెందిన సి. శాంతమ్మ వైఫ్ ఆఫ్ సి. భాస్కర్ లా కూతురు సి. భాను రేఖ మెడిసిన్ సీటు సాధించి తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని దళిత కుటుంబంలో 2025 లో నీట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కోటాలో ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా సి ఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజు జిల్లా నాయకులు ఎస్ ఈ శ్యాంసుందర్ ఎమ్మార్పీఎస్ జాతర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే విజయ్ కేయూపిఎస్.రవి ఎస్సీ అరుణ్ కుమార్ ఏ. నిశాంత్ చంద్రశేఖర్ మహేందర్ ఆయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో దళిత జాతి ఆణిముత్యాన్ని శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.



## విజేతలకు బహుమతుల ప్రధానం

### - అందజేసిన మాజీ ఉపసర్పంచ్ గొంగళ్ళ దేవేంద్ర

మానవపాడు, అక్టోబర్ 05 (జనం సాక్షి)



జోగులాంబ గద్వాల జిల్లా, అల్లంపూర్ నియోజకవర్గం.. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్ రాంనగర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలు గత మూడు రోజుల నుంచి హోరా హోరీగా జరిగి ఆదివారం ఫైనల్‌తో ముగిశాయి. ఈ క్రికెట్ పోటీల్లో వెంకట్రాం నగర్ టీం విజయం సాధించింది విజయం సాధించిన టీంకు వెంకట్ రామ్ నగర్ మాజీ ఉపసర్పంచ్ గొంగళ్ళ దేవేంద్ర బహుమతులను ప్రధానం చేశారు. ఈ విధంగా మాజీ ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో యువత క్రికెట్ పై ఆసక్తి చూపటం చాలా ఆనందంగా ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో ఉండే యువతకు వారి నైపుణ్యాలను వెళ్లికి తీసే విధంగా ప్రభుత్వం వారికి కావలసిన మౌలిక సదుపాయాలను గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులకు కల్పించాలని అలాగ యువత వారికి నచ్చిన రంగంలో స్వయం శక్తితో ఎదగాలని ఈ క్రీడలు మానసిక శారీరకంగా మనిషిని ఎంతో ఉత్తేజపరుస్తాయని ఈ క్రీడల వలన యువత మంచి ఫిట్నెస్ వస్తుందని ఎవరికి నచ్చిన రంగంలో వారు ముందుకెళ్లాలని అన్నారు.భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాలలో యువతకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువత గ్రామానికి దేశానికి క్రీడల్లో మంచి ప్రతిభ చూపించి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ క్రీడాకారాలు నరసింహులు, శీను,గొంగళ్ళ మహేష్, విజయ్, పంచాయతీ సెక్రెటరీ వీరేష్, తిరుమల్,జయరాముడు,చందు, హరి, ఇమానేలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిఐపై పోలీసులకు అవగాహన

నాగర్ కర్నూల్, అక్టోబర్ 5(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా ఆదివారం నాడు ఎస్పీ ఆఫీస్ నందు జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరికి సమాచార హక్కు చట్టం గురించి తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఈ సదస్సులో సమాచార హక్కు చట్టం ని ఎలా వాడుకోవాలి మన దగ్గరికి వచ్చిన పిటిషన్‌కి ఎలా రిప్లై ఇవ్వాలి అనే దానిమీద జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్ అందరికీ సంపూర్ణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లాలో ఉన్న డిఎస్పీలు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.




## లాడ్జ్, ఫుడ్ కోర్ట్, ఫంక్షన్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

మానవపాడు, అక్టోబర్ 05 (జనం సాక్షి)



జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని.. ఎర్రవల్లి మండలం బీచుపల్లిలో తిమ్మాపురం నారాయణ నాయుడు ఆహ్వానం మేరకు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా అగస్త్య రెడ్డి, గద్వాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు, ఆదివారం పరమేశ్వర లాడ్జి ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణ సాగర్, మరియు కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ చల్లాను ఎమ్మెల్యే విజయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన అకే పోగు రంజిత్ రావు



అలంపూర్ నియోజకవర్గం పరిధిలో.. ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఆదివారం బీచుపల్లి దేవాలయం దగ్గర, తిమ్మాపురం నారాయణ ఆహ్వానం మేరకు.. హోటల్, లాడ్జ్ ఓపెనింగ్ కు ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటిక్యాల మండల కేంద్రానికి చెందిన ఆర్మీ మాజీ సైనికుడు అకేపోగు రాములు కుమారుడు రంజిత్ రావు, ఇతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం

**- గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 5 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పార్చర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారికి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ నుండీ బిఆర్ఎస్ పార్టీ లో చేరిన వారు గుంత సవరన్న, గుంత వెంకటేశ్వర్లు, దుబన్న, వేమన్న, పుందు కూర గోపాల్,వాసు కృష్ణ, నాయక్ ఎల్ఐసి,గట్టు చిన్నవెంకటేష్, ఆంజనేయులు, గోపాల్,హరిజన వెంకటన్న,హరిజన జైపాల్, రాజు, సంతోష్ కుమార్, నర్సింహులు,గౌళ కరెప్ప, చెట్టుకింద ఆంజనేయులు,కావాలి బస్వరాజు,గుంత



శ్రీనివాసులు,పరశురాముడు, మీసాల సవరన్న, హనుమంతు, రంగస్వామి, ఆంజనేయులు,200 మంది ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే ముఖ్యమని,పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. పార్టీలో చేరిన కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, కార్యకర్తలకు ఏఆపద వచ్చినా తాను ముందుండి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ వారివైఫల్యాలను ఎండగట్టాల న్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమ ంలో మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్ నాయుడు, సోమ శేఖర్ రెడ్డి, చక్రిధర్ రెడ్డి,శ్రీరాములు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,చిన్న యాదవ్,గొనుపాడు రాము, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుపీఠంలో ప్రముఖుల ప్రత్యేక పూజలు



**శివ్వంపేట అక్టోబర్ 5 జనంసాక్షి:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులోని శ్రీ గురుపీఠంలో కొలువైన శ్రీ షిరిడి సాయి బాబా, దత్తాత్రేయ మహాస్వామి గురుపరంపర దేవాలయంలో మూల మూర్తులను ఆదివారం భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రముఖ హైకోర్టు న్యాయవాది, శ్రీ గురుపిఠం చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అధునాతనమైన కట్టడాలతో అనతి కాలంలోనే భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా శ్రీ గురు పీఠం ముందుకు సాగడం అద్భుత అన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో జిన్నారం రమాదేవి, మాధురి, రాజశ్రీ, వరంగల్ మాజీ శాసనసభ్యులు వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు, ఐరా ప్రణయ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## అత్తగారింట్లో అనుమానాస్పదంగా అల్లుడు మృతి

**- కొట్టి చంపారని కుటుంబ సభ్యుల ఆరోపణ**

**రేవల్లి, అక్టోబర్ 05 (జనంసాక్షి)** పాన్ గల్ మండలం అన్నారం గ్రామానికి చెందిన నరసింహ తండ్రి నారాయణ, చెన్నారం గ్రామం రేవల్లి మండలానికి చెందినా శివలీల తో 10 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది. వారికి ఒక కొడుకు, ఒక కూతురు సంతానముగా కలరు. 10 రోజుల క్రితం శివలీల భర్త తో గొడవ పడి చెన్నారం లోని పుట్టింటికి వెళ్ళింది. ఆమెను తీసుకొద్దామని 03 తారీకు రోజు భర్త నరసింహ చెన్నారం వచ్చాడు. అదే రోజు రాత్రి నరసింహ గాయాలతో చనిపోయాడు. మృతుడు నరసింహ తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి ఎస్సై రజిత తెలిపారు.

### ఎంబిబిఎస్ సీటు సాధించిన లకావత్ కళ్యాణికి

# యూత్ కాంగ్రెస్ ఆర్థికసాయం


**ముందు నిలిచిన జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్**



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 05 :** బెక్కల్ గ్రామ పంచాయతీ పరిధిలో శివాలీ తండాకు చెందిన లకావత్ కల్యాణి నీట్ ఫలితాల్లో సురభి మెడికల్ కాలేజ్ సిద్దిపేటలో ఎంబిబిఎస్ సీటు పొందిన తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ వారికి ఉన్నంతలో చదివించారు. ఎంబిబిఎస్ చదవాలంటే కాంపిటెంట్ అథారిటీ కోటా ఫీజు 2.10 లక్షలు చెల్లించేందుకు డబ్బులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నా విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కమలాకర్ యాదవ్ కళ్యాణి ఇంటికి వెళ్లి అభినందించి, తెలిసిన మిత్రులకు ఫోన్ ద్వారా విషయం తెలియజేయడంతో తల కొంత అందించిన డబ్బులు 22,000 వేల రూపాయలు కళ్యాణి కి అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణి కుటుంబ సభ్యులు సహాయం అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ విద్యాతోనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి తద్వారా మన ప్రాంతం,రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతాయని, ప్రతిఒక్కరు ఉన్నత చదువులు చదువుకొని కన్నా వారికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకు వచ్చి సమాజంలో ఉన్నత స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు, చదువుకు పేదరికం అడ్డు రాదు అని చెప్పడానికి లకావత్ కళ్యాణి ఉదాహరణ అని చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమలో బెక్కల్ మాజీ సర్పంచులు కూకట్ల బాలరాజు యాదవ్, లకావత్ యాదగిరి,ఉప సర్పంచ్ బాలయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు సాగర్ గౌడ్,మహేష్ గౌడ్,జక్కు నరేష్ యాదవ్,రమేష్ ముదిరాజ్,లింగాల సాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డ్స్ ప్రధానోత్సవం

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 05 :** మున్నూరు కాపు సంఘం చేర్యాల కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల సంఘ భవనంలో జరిగిన పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభ అవార్డ్స్ ప్రధానోత్సవంతో పాటు నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి ఘనంగా సన్మానం చేశారు. అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, కోశాధికారి దాసరి సమ్మయ్య మాట్లాడుతూ కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి కన్న తల్లిదండ్రులకు, ఉన్నా ఊరుకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఉపాధ్యక్షులు వెలుగల రాజు, ప్రధాన కార్యదర్శి వెలగల దుర్గయ్య, సహాయ కార్యదర్శి దాసరి నర్సింహులు, పిల్లి లక్ష్మణ్, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు చెల్లం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రియాంకకు కొవ్వొత్తులతో నివాళి

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 5 (జనం సాక్షి) :** గద్వాల పట్టణంలోని స్థానిక క్రిష్ణా వేణి చౌరస్తా నందు దళిత మహిళ ప్రియాంకకు న్యాయం చేయాలని ఆమె మరణానికి కారణమైనటువంటి ఇ.రాఘవేంద్ర గౌడ్ ను,వారి కుటుంబ సభ్యులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాలు,కుల సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు,కార్మిక సంఘాలు కలిసి కొవ్వొత్తుల నివాళి అర్పించారు. ప్రియాంక మృతికి కారణమైనటువంటి దుండగులను కఠినంగా శిక్షించి,జిల్లా యంత్రాంగం నిజాయితీ నిరూపించుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.దళిత ప్రియాంకకు న్యాయం జరిగే వరకు అన్ని సంఘాలు పోరాట మార్గాన్ని రూపు తీసుకుంటావని అన్నారు.

## జేబులను కొల్లగొట్టేందుకే ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపు

**- డాక్టర్ విజితా రెడ్డి**

**వెల్దండ అక్టోబర్ 05 (జనంసాక్షి) :**



ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఒకేసారి రూ.10 పెంచి పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి ఓవైపు పెరిగిన నిత్యావసరాల ధరలు, మరోవైపు ప్రయాణికులపై అదనపు భారం మోపితే బడుగు జీవులు ఎలా బతకాలో సీఎం సమాధానం చెప్పాలి,తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసిని గట్టెక్కించాల్సిందిపోయి, సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరానిది ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వడ్లూరి నారాయణ మృతి

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 05 :**



సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్లూరి నారాయణ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, చేర్యాల పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్లూరి నారాయణ పార్టీకి, ప్రజలకు అంకితభావంతో సేవలు అందించారని, వారి మరణం కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటు. ఆయన చూపిన సేవా తపన ప్రజా విలువలు మనందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాగోతం బాలచంద్రం, తాళ్లపల్లి రమేష్, వినీత్, నాజర్, కొమ్ముల లచ్చయ్య, ఇప్పల శ్రీనివాస్, రమేష్ రెడ్డి, ఆరుట్ల రాజు, సయ్యద్, నౌషద్, జల్లి శివ, ఫరీ తదితరులు పాల్గొనీ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దేశం కోసం .. సంఘటితం కావాలి : ఆర్ఎస్ఎస్

**పాపన్నపేట, అక్టోబర్ 5 (జనంసాక్షి) :** భారత దేశం కోసం .. ధర్మం కోసం ప్రతి ఒక్కరూ సంఘటితం కావాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శారీరక జిల్లా ప్రముఖ్ తోట రవి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన పాపన్నపేటలో ఆదివారం ఖండ కార్యవహ ఆధ్వర్యంలో స్వయం సేవకులు పూర్తి గణవేశ ధరించి పాపన్నపేటలోని పుర వీధుల గుండా పద సంచలన్ నిర్వహించారు. అనంతరం నెహ్రూ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ఈకార్యక్రమంలో పాపన్నపేట,టేక్మాల్ మండలాల స్వయం సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

